# స్త్రీ నాయకత్వమును గూర్చిన ఒక మంచి ఉదహరణ బైబిలులో ఏదైనా చూపించగలవా?

**Key Term**
**Five-fold ministry**
**Ephesians 4:11-12**

చూపించగలను. అవి అనేకమైనవి వున్నాయి! బైబిలులో అనేకమంది స్త్రీలు నాయకులుగా వున్న ఉదహరణలు వున్నాయి. దీనిని గూర్చిన ఒక చిన్న వాక్యభాగమును చూద్దాం, (ఎఫెసీ. 4:11-12)

"పరిచర్య ధర్మమును జరిగించుటకును,
క్రీస్తే కొందరిని అపోస్తులులనుగాను, కొందరిని ప్రవక్తలనుగాను,
కొందరిని సువార్తికులనుగాను, కొందరిని కాపరులనుగాను ఉపదేశకులనుగాను నియమించాడు."

***(A P E P T)***

**సంసిద్ధులుగాచేసే  వరాలు - అట్టి వరాలతో ఇతరులను పరిచర్యకై సిద్ధపరిచే ప్రజలు**
క్రీస్తు శరీరము క్షేమాభివృద్ధి చెందుటకై ఆయన అనుగ్రహించిన సంఘమందలి ఐదు రకాల పరిచర్య లను గూర్చి పౌలు తెలియచేస్తున్నాడు. ఇట్టి వరాలు పొందినవారు క్రీస్తు శరీరము (సంఘము) ద్వారా, లోకమును ప్రభావితము చేయుటకు ఇతరులను నడిపించేవారుగాను, ఇతరులకు బోధించేవారు గాను, ఇతరులకు శిక్షణనిచ్చేవారుగాను వుండి పని చేస్తారు. ఇట్టి పరిచర్యలో అర్హతపొందిన స్త్రీలు ఎవరైనా బైబిలులో వున్నారా? **అనేకులున్నారు!**

## A—Apostles
యూనీయా (రోమా 16:7) పౌలు ఆమెను "అపోస్తులులలో ప్రసిద్ధికెక్కినవారు"అంటున్నాడు. అపోస్తులులు అనగా మిషనరీలుగా పంపబడినవారని అర్థము. (కేవంల పంట్రెడుమంది శిష్యులే కాక ఇందులో పౌలు, సీల, బర్నబా కూడా వున్నారు)

## P—Prophets
ఫిలిప్పు కుమార్తెలు ప్రవచించువారుగా వున్నారు (అపో.కార్య. 21:9),  అన్న (లూకా 2:36), మిర్యాము (నిర్గమ. 15:20) మరియు (యోవేలు 2:28) కూడా చూడండి. దెబోరా (న్యాయాది. 4:4), హుల్దా (2 రాజులు 22:14), యెషయా భార్య (యెషయా 8:3).